# తెలుగు / TELUGU

## పేపరు II / Paper II

## (సాహిత్యం) / (LITERATURE)

నిర్ణీత సమయం : **మూడు** గంటలు
*Time Allowed : **Three Hours***

గరిష్ఠ మార్కులు : **250**
*Maximum Marks : **250***

---

### ప్రశ్నాపత్రం నిర్దిష్ట సూచనలు

**ప్రశ్నలకు సమాధానాలు రాయడానికి ముందు దయ చేసి క్రింద పేర్కొన్న ప్రతి సూచనను జాగ్రత్తగా చదవండి :**

ఇక్కడ **ఎనిమిది** ప్రశ్నలను **రెండు భాగాలుగా** విభజించడమయ్యింది.

అభ్యర్థి మొత్తం మీద **ఐదు** ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వవలసి ఉంటుంది.

**ఒకటి, ఐదు** ప్రశ్నలు తప్పనిసరి మిగిలిన వాటిలో ఏ **మూడిటి**కైనా ప్రతి భాగంనుండి కనీసం **ఒక** ప్రశ్నను ఎంపిక చేసుకొని రాయాలి.

ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నలోని విభాగానికి కేటాయించిన మార్కులు ఆ ప్రశ్న పక్కనే సూచించడమయ్యింది.

సమాధానాలు తప్పనిసరిగా **తెలుగులోనే (తెలుగు లిపిలోనే)** రాయాలి.

ప్రశ్నలలో సూచింపబడిన పదపరిమితిని పాటించాలి.

వరుస క్రమంలో రాసిన ప్రశ్నలే పరిగణనలోకి వస్తాయి కొట్టివేయకపోతే పాక్షికంగా రాసిన సమాధానాలు కూడ పరిగణనలోకి వస్తాయి. ప్రశ్న–జవాబు లఘు పత్రంలో ఖాళీగా విడిచి పెట్టిన ఏ ఒక్క పుటనుగానీ పుటలోని కొంత భాగాన్నిగానీ తప్పనిసరిగా కొట్టివేయాలి.

### Question Paper Specific Instructions

***Please read each of the following instructions carefully before attempting questions :***

*There are **EIGHT** questions divided in **TWO SECTIONS**.*

*Candidate has to attempt **FIVE** questions in all.*

*Questions no. **1** and **5** are compulsory and out of the remaining, any **THREE** are to be attempted choosing at least **ONE** question from each section.*

*The number of marks carried by a question / part is indicated against it.*

*Answers must be written in **TELUGU (Telugu script)**.*

*Word limit in questions, wherever specified, should be adhered to.*

*Attempts of questions shall be counted in sequential order. Unless struck off, attempt of a question shall be counted even if attempted partly. Any page or portion of the page left blank in the Question-cum-Answer Booklet must be clearly struck off.*

---

## SECTION A

**Q1. ఈ క్రింది పద్యభాగాలు ఒక్కొక్కదానికి 150 పదాలకు మించకుండా సమాధానాలు రాయండి :** *10×5=50*

(a) ఈ పద్యంలోని విశేషాంశాలను తెలపండి : *10*

నుతజల పూరితంబులగు నూతులు నూటికంటె సూనృత
వ్రత ! యొక బావి మేలు; మఱి బావులు నూటికంటె నొక్క స
త్క్రతువది మేలు; తత్క్రతు శతంబున కంటె కుతుండు మేలు; త
త్సుత శతంబుకంటె నొక సూనృత వాక్యము మేలు సూడగన్.

(b) ఈ పద్యంలోని అర్థప్రౌఢిని వివరించండి : *10*

వరమున బుట్టితిన్, భరత వంశంబు జొచ్చితి, నందు బొండు భూ
వరునకుఁ గోడలైతి జనవంద్యుల బొందితి, నీతి విక్రమ
స్థిరులగు పుత్రులం బడసితిన్, సహజన్ముల ప్రాపు గాంచితిన్
సరసిజనాభ ! యిన్నిటఁ బ్రశస్తికి నెక్కినదాన నెంతయున్.

(c) ఈ పద్యంలోని వర్ణణా వైచిత్రిని సమన్వయం చేయండి : *10*

అంబరవీధి నిల్చి త్రిదశాంతకు లెంతయు వేచి రక్తమాం
సంబులు గాధినందనుని జన్నముపైఁ గురియంగ నంతలో
నంబర రత్న వంశకల శాంబుధి చంద్రుఁడు రామచంద్రుఁడు
గ్రంబుగఁ ద్రుంచెఁ జండబలగర్వులఁదమ్ముడు దానునొక్కటై.

(d) ఈ పద్యంలోని భావధ్వని విశేషాలను వివరించండి : *10*

ఆ లలితాంగి చాలఁ దడ వచ్చట నమ్మెయి నుండి సాహసో
ద్వేలత నంతఁ జేరి కడుఁ ద్రిమ్ముటచే శ్రమ మొందినారు గాఁ
బోలును బోదునా ? నిదుర బోయెదరా ! యని కప్పురంపుఁదాం
బూలము తావి బుగ్గరని ముంచుకొనం, జెవిదండఁబల్కినన్.

(e) ఈ క్రింది పద్యంలోని అలంకార వైభవాన్ని ప్రశంసాత్మకకంగా వివరించండి : 10

ఇంద్ర నీలచ్ఛాయ లీను నిమ్మేనిపైఁ
గన కాంబర ప్రభ గ్రందు కొనఁగఁ
బర్వసుధాంశు శోభాన ముజ్జ్వల వక్ర
మున నూర్ధ్వ పుండ్రము ముద్దు గుల్క
నెగు భుజంబుల ధగద్ధగితాంగద ద్యుతుల్
మూర్ధరత్న కరీటమునఁ జరింప
వర్ణితోర స్థలి వైజయంతిక, కౌస్తు
భాంతర శ్రదేవియందు మమర
రమ్ము దర్మన మిమ్ము ఘోరముల జిమ్ము
మభయ మిమ్ము భపతత్త్వమానతిమ్ము
చిత్ర చిత్ర ప్రభావ, దాక్షిణ్యభావ,
హత విమత జీవ, శ్రీకాకుళాంధ్ర దేవ !

**Q2.** (a) శకుంతల దుష్యంతుల ఇతివృత్తంలో నన్నయ సాధించిన కావ్య ప్రయోజనాన్ని వివరించండి. 20

(b) ద్రౌపది తనకు జరిగిన పరాభవాన్ని కృష్ణునితో నివేదించిన తీరును వివరించండి. 20

(c) ఆంధ్ర నాయక శతకంలో కాసుల పురుషోత్తమ కవి ప్రదర్శించిన సామాజికాంశాలను పరిశీలించండి. 10

**Q3.** (a) శ్రీనాథ మహాకవి కవితా వైభవాన్ని సోదాహరణంగా ప్రస్తుతించండి. 20

(b) రామాయణ మహాకావ్యాలలోను, మొల్ల రామాయణంలోను కనిపించే వైవిధ్యాన్ని ప్రత్యేకతలను సమీక్షించండి. 20

(c) ద్రౌపది పరివేదనను వ్యక్తీకరించడంలో స్త్రీ మనస్తత్వం ఆవిష్కరింపబడిన తీరును తెలపండి. 10

Q4. (a) సుగాత్రీ శాలీనుల కథ ద్వారా పింగళి సూరన ప్రతిపాదించిన శ్రమైక జీవన సౌందర్యాన్ని ప్రస్తుతించగలమా ? చర్చించండి. *20*

(b) గుణనిధి పాత్రచిత్రణ ద్వారా మహాకవి శ్రీనాథుడు ప్రబోధించిన భక్తితత్వాన్ని అభివర్ణించండి. *20*

(c) 'దుష్యంత చరిత్ర'లో నన్నయ ప్రతిపాదించిన 'సత్యనిష్ఠ'ప్రాధాన్యాన్ని తెలియజేయండి. *10*

## SECTION B

**Q5. ఈ క్రింది కవిత్వ భాగాలు ఒక్కొక్కదానికి 150 పదాలకు మించకుండా సమాధానాలు రాయండి :** *10×5=50*

(a) ఈ భావకవిత్వంలో తాత్వికతను తెలపండి : *10*

అవిరళ స్వేచ్ఛా వెన్కముందరయ బోక
వారిదమ్ములు చిత్ర కాశ్మీర రుచుల
బూని వివారించు పశ్చిమ భూధరమున :
రజని రానున్న దంచు తెల్పంగ రాదె ?

(b) ఈ కవిత్వంలోని ప్రతీకాత్మక రచనా శైలిని విశ్లేషించండి : *10*

వాసంత సమీరం నీవై,
హేమంత తుషారం నేనై
నీ ఎగిరిన జీవ విహంగం
నా పగిలిన మరణ మృదంగం
చిగురించిన తోటల లోనో
చితులుంచిన చోటులలోనో
వలయములై చలించునపుడే.
విలయములై జలించునపుడే
కాలానికి కళ్ళెం వేస్తాం
ప్రేమానికి గొళ్ళెం తీస్తాం.

(c) ఈ పద్యంలోని భావచిత్రాలను రచయిత దృశ్యీకరించిన విధమెట్టిది ? 10

విరహి చిత్తముల ఓర్వరి తమ్ములుగ జేయ
దండు వెడలిన మన్మథస్వామి రథముపై
ముద్దుమూటలు గట్టు ముత్యాల గొడుగు
కొండపై అదొ వియోగుల కగ్గి విడుగు
వలకాక నణచికొను తలిరు బోణుల జూచి
కనులెట్టి జేసినటు కంజారి అగుపించె

(d) ఈ పద్యంలోని దళిత ఆత్మగౌరవ ప్రదర్శనను వివరించండి : 10

వాని ఱెక్కల కష్టంబు లేని నాడు
సస్యరమ పండి పులకింప సంశయించు
వాడు చమటలోడ్చి ప్రపంచమునకు
భోజనముఁబెట్టు వానికి భుక్తిలేదు.

(e) ఈ పద్యంలోని ఆంధ్రుల వైభవాన్ని తెలపండి : 10

మృదుల కపోల పత్రముల మీదికి నుబ్బెడు కుండలమ్ములన్
పొదిగిన రత్నదీధితుల మోసులు దాటి ప్రభాత నీరజా
భ్యుదయములైన దివ్య నయనోజ్వల దీప్తులు దాటి శీతరు
గ్వదనము దాటి ధర్మమయొకండు తదాస్యము నందుఁదోచెడిన్.

**Q6.** (a) నేటి ప్రాసంగికతను 'గబ్బిలం' కావ్యం ద్వారా అంచనా వేయండి. 20

(b) 'అల్పజీవి' నవలలో మనోవిశ్లేషణాత్మక దృష్టికోణం వ్యక్తమయ్యే తీరును సుబ్బయ్య, మోహిని పాత్రచిత్రణ ఆధారంగా విశ్లేషించండి. 15

(c) లకుమా దేవి వ్యక్తిత్వ ఆవిష్కరణలో సి. నారాయణ రెడ్డి కవితా శిల్పాన్ని పరిశీలించండి. 15

**Q7.** (a) తెలుగు కథాసాహిత్యానికి గురజాడ అప్పారావు వేసిన పునాదిని, పరిపుష్టిని వ్యాఖ్యానించండి. *20*

(b) 'కృష్ణ పక్షం' కావ్యంలో వ్యక్తమైన స్వేచ్ఛా ప్రతిపాదనలను భావకవితా లక్షణాలతో సమన్వయం చేయండి. *15*

(c) ప్రాంతీయ చైతన్యం – ప్రాతీయ వైభవం దృష్ట్యా ఆంధ్ర ప్రశస్తి కావ్య ప్రాధాన్యతను చర్చించండి. *15*

**Q8.** (a) "పత్రికలలో హాస్యరచన పోషణకు స్త్రీయే వస్తువగుట అనుచితము" అని వరలక్ష్మమ్మ వెలిబుచ్చిన అభిప్రాయాన్ని స్త్రీవాద దృష్టికోణంలో విశ్లేషించండి. *20*

(b) తెలుగు నాటక సాహిత్యంలో ఎన్.జి.ఓ. నాటకానికి లభించిన ప్రాశస్త్యాన్ని వివరించండి. *15*

(c) 'మహాప్రస్థానం' కావ్యంలో అభ్యుదయ దృక్పథాన్ని ప్రతిఫలింపచేయటానికి శ్రీశ్రీ చేసిన ప్రయోగాలను వివరించండి. *15*